ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 175

ఆదివారం 29 డిసెంబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD


## ఓక్ వుడ్ తరంగ్‌లో స్టూడెంట్స్ జోష్...!!

ఆడి... పాడి తమ సత్తా చాటిన ఓక్ వుడ్ స్టూడెంట్స్

విలువలతో కూడిన విద్య అందించాలని ప్రొఫెసర్ కోదండరాం పిలుపు



03

# తుది వీడ్కోలు

## జన సంద్రంగా మన్మోహన్‌సింగ్ అంతిమయాత్ర



- నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్
- ప్రధాని మోదీ, మంత్రులు, స్పీకర్ తదితరులు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

**న్యూఢిల్లీ, రోమింగ్‌న్యూస్:** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్

మిగతా 2 లో



### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

- ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు

## సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం

- సంక్రాంతి నుంచి రైతు భరోసా
- రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు
- రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



02

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- యువతకు హరీష్ రావు పిలుపు
- మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు

03





# శతకొట్టిన నితీశ్‌కుమార్ రెడ్డి

## మెల్‌బోర్న్ టెస్ట్‌లో రికార్డు శతకం

**మెల్‌బోర్న్, రోమింగ్‌న్యూస్:** తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన అతడు మెల్‌బోర్న్ టెస్టులో జట్టును ఫాల్ ఆన్ గండం నుంచి బయటపడేశాడు. ఈక్రమంలో టెస్టు కెరీర్‌లో 171 బంతుల్లో తొలి శతకం సాధించాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ తొలి బంతి నుంచి నిలకడైన ఆటతీరును ప్రదర్శించాడు. ప్రత్యర్థి బౌలర్లకు

మిగతా 7 లో

## త్వరలో హైడ్రా ఠాణాలు



- హైదరాబాద్‌లో ఈవో రేడియో స్టేషన్‌ప్రారంభిస్తాం
- కొత్తగా 1025 చెరువుల హద్దులు ఏర్పాటు చేశాం
- అక్రమ నిర్మాణాలు కూల్చడమే హైడ్రా పని కాదు..
- 12 చెరువులను పునరుద్ధరిస్తున్నాం..
- హైడ్రాపై కొంత మంది అసత్య ప్రచారం
- హైడ్రా కమిషనర్‌రంగనాథ్‌వెల్లడి

**హైదరాబాద్, రోమింగ్‌న్యూస్: కొత్త** సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్

మిగతా 2 లో





## కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

హైదరాబాద్, రోమింగ్‌న్యూస్: ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డికి కూడా నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్‌ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది.

## ఈ కార్ రేసులో ప్రభుత్వ ధనం దుర్వినియోగం

కేటీఆర్‌కు ఈడీ నోటీసులపై రఘునందన్



03



## క్షేమం కోరే వారైతే అలా చేయొద్దు

- దల్లేవాల్‌కు వైద్యం అందకుండా అడ్డంకులు
- రైతు సంఘాలపై సుప్రీం కోర్టు ఆగ్రహం

02

## బీసీలతో కవితకు ఏం సంబంధం?

- రిజర్వేషన్లపై తెగ హడావిడి చేస్తున్నారు..
- లిక్కర్ కేసు దృష్టి మళ్లించే యత్నం
- సమస్యల పరిష్కారంపై పోరాడే శక్తి బీసీలకు ఉంది
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపాటు



## బొకేల బదలు.. పుస్తకాలు ఇవ్వండి

బుక్ ఫెయిర్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
29 డిసెంబర్
2024





# త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్లు

మొదటి పేజీ తరువాయి



నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ÷ఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు. డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు. 'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఏ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది. 1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయ-ంమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు. '27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

# క్షేమం కోరే వారైతే అలా చేయొద్దు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

# ఎస్పీఎఫ్ ఆధీనంలోకి సాగర్ డ్యామ్

**నాగార్జునసాగర్,డిసెంబర్28 :** నాగార్జున సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్పీఎఫ్ భద్రత తొలగించారు. నాగార్జున సాగర్ డ్యాం తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి వచ్చింది. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం రాజుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యాం భద్రత కేఆర్ ఎంబీ అధీనంలో ఉండటంతో సీఆర్ పీఎఫ్ బలగాలతో భద్రత నిఘాలో ఉంది.. ఇరు రాష్ట్రాల మధ్య అవగాహన రావడంతో సీఆర్పీఎఫ్ నుంచి భద్రతపరమైన చర్యలను ఎస్పీఎఫ్ అప్పజెప్పారు. బోర్డుకు ఇండెంట్ ఇస్తున్నా తెలంగాణను పదేపదే అడగాల్సి వస్తోందని..13వ గేటు నుంచి తమ వైపు ఉన్న గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని కృష్ణా బోర్డుకు లేఖ రాసింది. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తూ.. ప్రస్తుతం 13వ క్రెస్ట్ నుంచి ఏపీ పరిధిలో మిగతా భాగమంతా తెలంగాణ పరిధిలో ఉన్నది. తమ పరిధిలో ఉన్న ప్రాజెక్టును ఏపీ బలవంతంగా ఆక్రమించిందని తెలంగాణ కేంద్రానికి ఫిర్యాదు చేయడం వంటి పరిణామాలతో ఎన్నికల సమయంలో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఈ క్రమంలో సమయంలో కేంద్ర బలగాలు రంగ ప్రవేశంతో కాస్త ఉద్రికత్త తగ్గింది. ఆ విషయంలో కేంద్ర హోం శాఖ, జలవనరుల శాఖలు రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి, కృష్ణా బోర్డుకు చెందిన ఇద్దరు అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన కూడా చేశారు. ఐతే ఏపీ పునర్వ్యవస్థీకణ చట్టం ప్రకారం సాగర్ నిర్వహణ తెలంగాణే చూస్తుందని, కాబట్టి వెంటనే ప్రాజెక్టును అప్పగించాలని తెలంగాణ కేంద్రానికి వరుస లేఖలు రాసింది. కేంద్ర హోంశాఖ సూచించిన విధంగా 2023 నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితిని కొనసాగేలా చూడాలని కోరింది.

# మన్మోహన్‌కు తుది వీడ్కోలు

మొదటి పేజీ తరువాయి



జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

# మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 28:** మన్మోహన్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు.అయితే కాంగ్రెస్ రాజకీయా లకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మో హన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు.

# మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ భేటీ

## 30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు

**హైదరాబాద్, డిసెంబర్ 28:** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళు లర్పించనుంది. ÷ారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.



## పీజేఆర్‌కు ముఖ్యమంత్రి నివాళి

**హైదరాబాద్,డిసెంబర్28(ఆర్ఎన్ఎ):** పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళు లర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.

# మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

- సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు
- గతంలో మీరేం చేశారో తెలుసంటూ బిజెపి ప్రతి విమర్శలు
- తాజాగా పివికి జరిగిన అవమానంపై చర్చ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 28 :** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లిలోని నిగమ్ బోథ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేంద్రప్రభుత్వానికి లేఖ సైతం రాసింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియలు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లిలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహరావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహరావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగలేదు. 1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు. ఆ తర్వాత స్మారక చిహ్నం ఢిల్లీలో నిర్మించాలనే ప్రయత్నం చేసినా నిర్మాణం జరగలేదు. 1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో కన్నుమూశారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం మొరార్జీ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ, చౌదరి చరణ్, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రధానులతో పాటు సంజయ్ గాంధీ అంత్యక్రియలు రాజ్‌ఘాట్‌లో నిర్వహించారు.

# సాగు చేసే భూమికే పెట్టుబడి

**హైదరాబాద్,డిసెంబర్ 28 :** సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైంది వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభమ-ంలోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 డిసెంబర్ 2024





# డిజిటల్ బ్యాలెట్ పద్ధతిలో నేడు ట్రస్మా ఎన్నికలు

**వినూత్న పద్ధతిలో ఎన్నికల ప్రక్రియ**

**ఎన్నికల నిర్వహణకు సర్వం పూర్తి చేసిన ఎన్నికల కమిషన్**


**పోటీపడుతున్న అభ్యర్థులు అబిడ్స్ స్లేట్ ద స్కూలుకు రావాలని విజ్ఞప్తి**

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మరియు కోశాధికారి పదవులకు చరిత్రలోనే సువర్ణాక్షరాలతో నిలిచిపోయే విధంగా డిజిటల్ బ్యాలెట్ పద్ధతిలో జరుగుతున్న ఎన్నికలకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ట్రస్మా కమిషనర్ నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కరస్పాండెంట్లు తాము గతంలోనే రిజిస్టర్ చేసుకున్న మొబైల్ నెంబర్ నుంచి మూడు రోజులపాటు మాక్ ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కును విజయవంతంగా పూర్తి చేశారు. దీనికి తోడు ట్రస్మా ఎన్నికల విధానానికి రాష్ట్ర హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో డిజిటల్ బ్యాలెట్ ఎన్నికలకు వెళ్లిన సాధుల మధుసూదన్ ప్యానెల్ లో ఊహించని జోష్ ను తీసుకువచ్చింది. అంతకుమించిన ఆనందంతో సరికొత్త ప్రణాళికలతో సాదుల మధుసూదన్ ప్యానల్ ముందుకు సాగుతున్నది. మాక్ ఓటింగ్ సిస్టం నిర్వహించిన తీరు ఔరా...! అనిపించుకోవడంతో రెండు నాలుకల ధోరణితో ఉన్నవారి నోరు మూయించినట్టయింది.

చరిత్రలో ఏ సంఘము గాని, ఏ రాజకీయ పార్టీ గాని, డిజిటల్ పద్ధతిలో ప్రతి సాధారణ సభ్యుడు ఇంత పారదర్శకంగా ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కును నిర్వహించుకున్న సందర్భాలు లేవు...నిర్వహించిన చరిత్ర లేదు... కానీ ట్రస్మా రాష్ట్ర ఎన్నికలు సరికొత్త చరిత్రకు శ్రీకారం పలుకనున్నాయనే టాక్ విస్తృతమవుతున్నది. ఎలాంటి రిగ్గింగు లేకుండా... పారదర్శకంగా... వ్యయ ప్రయాసలు లేకుండా... అత్యంత సులువైన పద్ధతిలో టెక్నాలజీని ఉపయోగించుకొని... సమయాన్ని వృధా కాకుండా ఓటింగ్ చేసే ప్రక్రియకు శ్రీకారం పలికిన విధానంపై ప్రతి ఒక్కరూ ఇప్పుడు దృష్టి సారించారు. ఇప్పుడు అందరి దృష్టి డిజిటల్ బ్యాలెట్ పద్ధతిలో జరుగుతున్న ఎన్నికలపైనే నెలకొని ఉన్నది. ఈ ఎన్నికలు నిర్వహించే తీరు పైన అందరూ దృష్టి సారించారు. 5000 మంది కరస్పాండెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ట్రస్మాలో బ్యాలెట్ పద్ధతి ఎన్నికలు ఆషామాషి విషయం కాదు... అయితే టెక్నాలజీని అందిపుచ్చుకొని నిర్వహిస్తున్న విధానం ఇప్పుడు చర్చానీయాంశమైంది.

## బరిలో ఉన్నది వీరే...

ట్రస్మాలో డిజిటల్ బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ కు ఒక దశలో ఏర్పాట్లు పూర్తికాగా అభ్యర్థులు ప్రచారాన్ని కూడా పూర్తి చేసుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా కేర్ టేకింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న అంబర్ పేట ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్ చైర్మన్ సాధుల మధుసూదన్ పై కే. ప్రకాష్ బాబు పోటీ పడుతున్నారు. ప్రధాన కార్యదర్శి పదవికి ప్రస్తుత కేరటెకింగ్ జనరల్ సెక్రెటరీ ఎన్. రమేష్ రావు పై ట్రస్మా ఫౌండర్ ప్రెసిడెంట్ కె. వీరన్న పోటీ చేస్తున్నారు. కోశాధికారి పదవికి కేరి టేకింగ్ ట్రెజరర్ పి. రాఘవేందర్ రెడ్డి పై ఆర్. విష్ణువర్ధన్ రావు పోటీలో నిలిచారు. సాదుల మధుసూదన్ ప్యానెల్ విజయవకాశాలపైనే ఇప్పుడు చర్చ సాగుతున్నది. సాధువుల మధుసూదన్ అధ్యక్షునిగా 10 నెలల తన పదవి కాలంలో రాష్ట్రమంతటా పర్యటించి కరస్పాండెంట్ల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా నిరంతర శిక్షణలతో ఉపాధ్యాయ లోకంలో ఎవరు ఊహించని చైతన్యం తీసుకువచ్చారని... ఇది ఆయన గెలుపుకు దోహదపడుతుందని భావిస్తున్నారు. అంతేకాకుండా అధికారులను కలవడం... పనులను సమన్వయం చేయడం... కూడా తన పానెల్ లోని లీడర్ల అండతో తనకున్న మేధా సంపత్తిని ఉపయోగించి సక్సెస్ అయ్యారనే టాక్ వినపడుతుంది... ఈ నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికలకు ఎంతో ప్రాధాన్యత నెల కొన్నది.




## పోటీపడుతున్న అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ విజ్ఞప్తి

ఎన్నికలలో పోటీ పడుతున్న అభ్యర్థులందరికి, ఎలక్షన్ కమిషన్ ఆదివారం హైదరాబాదులోని సుజాత స్కూల్ కు తమ టెక్నికల్ ఎక్స్ పర్ట్ లతో ఉదయం 8:30 వరకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ డిజిటల్ బ్యాలట్ ను ప్రతి ఓటరుకు పంపించి, మీ మీ అభ్యర్థిత్వాన్ని బలపరచుమని, అందరు తప్పకుండా ఓటు వేయాలని చైతన్య పరచాలని సూచించింది. ఎలక్షన్లు ఆపమని ఏ కోర్ట్ మరియు జిల్లా సొసైటీ రిజిస్ట్రార్ ఆదేశించలేదని గమనించాలని తేట తెల్లం చేసింది. కావున ట్రస్మా ఐక్యతను కాపాడడానికి, ఎలక్షన్లు సజావుగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయా లేదా అని పరిశీలంచడానికి మీరు మరియు మీ యొక్క కంప్యూటర్ సాఫ్టువేర్లో అనుభవమున్న వ్యక్తి తో ఎలక్షన్లు జరుగుతున్న పద్ధతిని ప్రత్యక్షంగా పరిశీలించడానికి ఉదయ%శీ% 8.30 గంటలకు స్లేట్ ది స్కూల్, అబిడ్స్, హైదరాబాద్ కు రాగాలరని ట్రస్మా తెలంగాణ ఎన్నికల అధికారి యన్. నారాయణరెడ్డి కోరారు.




## నారసింహుడిని దర్శించుకుని ప్రముఖులు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర అడిషనల్ డీజీపీ వీవీ. శ్రీనివాసరావు, ఐఎఫ్ఎస్ ఆఫీసర్ ఆర్ఎం. దోబ్రియల్ వేర్వేరుగా వారి ఫ్యామిలీలతో కలిసి దర్శించుకున్నారు. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు చేశారు. మొదట ఆలయానికి వచ్చిన వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు వారికి వేదాశీర్వచనం చేయగా.. ఆలయ ఈవో భాస్కర్ రావు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నరసింహుడి ఫోటోలను బహుకరించారు.

## అన్నప్రసాద వితరణ భవన్ను ఆకస్మిక తనిఖీ



శ్రీశైలం, డిసెంబర్ 28 ( రోమింగ్ న్యూస్ ) పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు ఈ రోజు (28.12.2024) మధ్యాహ్నం అన్నప్రసాద వితరణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి అన్నప్రసాద వితరణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తులందరు కూడా అన్నప్రసాదవితరణపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత కార్యనిర్వహణాధికారివారు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాద వితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా తగు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయా వంటకాలలో కూరగాయలను విరివిగా వాడాలని సూచించారు. ముఖ్యంగా అన్నప్రసాదవితరణలో వండిన ప్రతీవంటకం కూడా ప్రతీ భక్తుడికి అందేవిధంగా అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. అన్నప్రసాదవితరణ సమయములో ప్రతీ హాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతీ హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాద వితరణకు సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటి కాలాతీతం కాకుండా భక్తులకు అందజేస్తుండాలన్నారు. అన్నప్రసాదాలను స్వీకరించే భక్తులు అధికసమయం వేచివుండకుండా ఎప్పటికప్పుడు తగు ఏర్పాట్లు చేస్తుండాలని అధికారులకు సూచించారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు - పార్కింగ్ ప్రదేశాల పరిశీలన

శ్రీశైలం, డిసెంబర్ 28 (రోమింగ్ న్యూస్) : ఫిబ్రవరి 19 నుండి మార్చి వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల నిర్వహణకుగాను వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు ఈ రోజు (28.12.2024) పలు పార్కింగు ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలను పరిశీలించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. గంగాధర మండపం నుంచి దక్షిణ మరియు ఉత్తరంవైపు గల ప్రధాన రహదారులు, టూరిస్ట్ బస్టాండు, యజ్ఞవాటిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీప ప్రదేశాలు, సాంస్కృతిక కళాప్రదర్శన వేదిక ( యాంఫీ థియేటర్), ఏనుగుల చెరువుకట్ట మొదలైనవాటిని కార్యనిర్వహణాధికారి వారు పరిశీలించడం ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ గంగాధర మండపం నుంచి నందిగుడి వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా భక్తులు సేద తీరేందుకు తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ షెడ్లలలో గ్రీన్ మ్యాట్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా గంగాధర మండపం నుంచి సర్వదర్శనం క్యూలైవ్ ప్రారంభమయ్యే ప్రవేశద్వారం వరకు గల ప్రధాన రహదారికి కుడివైపున దర్శనం కోసం భక్తులు వేచివుండేందుకు వీలుగా విశాలమైన షెడ్డును, క్యూలైన్లను ఏర్పాటు చేయాలన్నారు. వీటికి ఎదురుగా అంటే ప్రధాన రహదారికి ఎడమవైపున సామాన్లు భద్రపరుచుకునే గదిని, పాదరక్షలు భద్రపరుచుకునే గదులను ఏర్పాటు చేయాలన్నారు. వీటిని వీలైనంత విశాలంగా ఏర్పాటు చేయాలన్నారు. క్యూకాంప్లెక్సుకు కుడివైపున (క్యాంటిన్ నెం-1: తొలగించిన ప్రదేశం) శాశ్వత ప్రాతిపదికన షెడ్డును నిర్మించాలన్నారు. ఈ షెడ్డులో శీఘ్ర దర్శనం క్యూలైన్లను



ఏర్పాటు చేసే వీలు కలుగుతుందన్నారు. తరువాత పలు పార్కింగు ప్రదేశాలను సందర్శించారు. వివిధ పార్కింగు ప్రదేశాలలో ఇప్పటికే ప్రారంభించిన జంగిల్ క్లియరెన్సు పనులను ( పిచ్చిమొక్కలను తొలగించే పనులను) త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జంగిల్ క్లియరెన్సు పూర్తయిన వెంటనే గ్రావెల్ వేయించి, ఆయా ప్రదేశాలను చదును చేసే లెవెలింగు పనులను ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా పార్కింగు ప్రదేశాలలో అక్కడక్కడా గల బండరాళ్లు మొదలైనవాటిని వెంటనే తొలగించి తగిన విధంగా చదును చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశాలు, వాటి పరిసరాలన్నీ కూడా శుభ్రంగా ఉండేందుకుగాను అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని పారిశుద్ధ్యవిభాగాన్ని ఆదేశించారు. అన్ని ప్రదేశాలలో కూడా ఎక్కువ సంఖ్యలో చెత్తకుండీలను ఏర్పాటు చేయాలన్నారు.

అన్ని పార్కింగ్ ప్రదేశాలలో కూడా మంచినీటి సదుపాయం మరియు తాత్కాలిక విద్యుద్దీకరణ పనులు చేపట్టాలని నీటిసరఫరా మరియు ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు. వీలైనంత మేరకు అన్ని ప్రదేశాలలో కూడా తాత్కాలిక శౌచాలయాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పార్కింగ్ ప్రదేశాలలో వీలైనచోట్లంతా ప్రథమచికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా సమాచార కేంద్రాలను (%మీుఎ ఎవశ్రీజూ ˜శీబ జవత్‌వతీం%) కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఆయా సమాచార కేంద్రాలలో సమాచార కరపత్రాలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఆయా పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవలసిన దారులు మరియు పార్కింగ్ స్థలాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయాలని శ్రీశైలప్రభ మరియు ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. తరువాత మంచినీటిసరఫరాకు సంబంధించి పాత ఫిల్టరుబెడ్లో సంచార వాటరు ట్యాంకులు నీటిని నింపుకునే కేంద్రాన్ని ( వాటర్ ఫిల్లింగు పాయింట్) పరిశీలించారు. విశాలమైన ఈ ఫిలింగ్ పాయింట్ ప్రాంగణములో జంగిల్ క్లియరెన్సు పనులను వెంటనే చేపట్టాలన్నారు. పాత ఫిల్టరుబెడుకు ప్రస్తుతం ఒకే రహదారి వుందని, దీనివలన వాటరు ట్యాంకుల రాకపోకలకు యిబ్బందిగా ఉంటుందని చెబుతూ అదనంగా ఫిలింగు పాయింట్ వరకు మరో రహదారిని ఏర్పాటు చేయాలన్నారు. వాటర్ ట్యాంకు వాహనాలు ఫిల్లింగ్ పాయింట్ వద్దకు వెళ్ళేందుకు ఒక రహదారి, వెలుపలకు వచ్చేందుకు మరో రహదారిని వినియోగించాలన్నారు. పాత పిల్టరు బెడ్ ప్రాంగణములో ఉసిరివనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రతిపాదితవనములో ఉసిరిమొక్కలతో పాటు ఇతర దేవతా వృక్షాలను, ఫలవృక్షాలను, పూలమొక్కలను నాటాలని ఉద్యానవనవిభాగాన్ని ఆదేశించారు. ఈ ప్రాంగణాన్నంతా కార్తిక వనభోజనాలకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు. దీని వలన భక్తులు ఆ ప్రదేశంలో కార్తికమాసంలో వనభోజనాలు ఆచరించేందుకు వీలు కలుగుతుందన్నారు. తరువాత మాడవీధిలోని కళాప్రాంగణం వెనుక భాగంలో ( లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రాల ఎడమవైపు ప్రదేశం) కూడా పార్కింగు ప్రదేశంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రదేశంలో ప్రముఖులు మరియు అధికారుల వాహనాలను (వి.ఐ.పి వెహికల్ పార్కింగు) నిలిపే ఏర్పాటు చేయాలన్నారు.ఇంకా వారు మాట్లాడుతూ ఏనుగుల చెరువుకట్టను సుందరీకరించే పనులకు తగు ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈ సుందరీకరణ వలన ఆలయం వెనుక భాగమంతా కూడా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు.ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో హేమారెడ్డి మల్లమ్మ మందిరం సమీపంలోని యాంఫీ థియేటరులో కూడా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి.ఎం. మురళీబాలకృష్ణ, ఎం. నరసింహారెడ్డి, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, సివిల్ మరియు ఎలక్ట్రికల్ విభాగపు ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, పి. చంద్రశేఖరశాస్త్రి, పి.వి.సుబ్బారెడ్డి, సంబంధిత సహాయ కార్యనిర్వహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 డిసెంబర్ 2024



# ఓక్ వుడ్ తరంగ్‌లో స్టూడెంట్స్ జోష్...!!

## ఆడి... పాడి తమ సత్తా చాటిన ఓక్ వుడ్ స్టూడెంట్స్ విలువలతో కూడిన విద్య అందించాలని ప్రొఫెసర్ కోదండరాం పిలుపు

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: ఓక్ వుడ్ తరంగ్ లో స్టూడెంట్స్ జోష్ ...అంబరాన్నితాకింది. ఓక్ వుడ్ స్టూడెంట్స్ ఆడి పాడి తమ సత్తా చాటారు. పేరెంట్స్ దీవెనలే అండగా స్టూడెంట్స్ కేరింతలు పరవశమై సాగిపోతుండగా 6 గంటల పాటు విరామ మెరుగక ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ జనసభ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సైతం చిన్నారుల హల్చల్ చూసి ముచ్చట పడ్డారు. గెస్ట్ ఆఫ్ హానర్ గా విచ్చేసిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, ఇగ్నో సీనియర్ రీజినల్ డైరెక్టర్ కందుకూరి రమేష్, కౌన్సిలింగ్, సైకాలజిస్ట్ ట్రైనర్ డి మురళీధర్, చైర్మన్ ఎన్. లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, డైరెక్టర్లు ఎం శ్రీనివాస్ రెడ్డి, కే శారద, డీన్ వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ శర్మ తదితర అతిరధుల సమక్షంలో సాగిన ఓక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ 12వ వార్షికోత్సవం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది. తరంగ్ 2024 పేరుతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సుమారు అర్ధగంట పాటు ప్రదర్శించిన కరాటే కార్యక్రమాలు సభికులను అలరించాయి. చైర్మన్ లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఇతర డైరెక్టర్లు ట్రైనర్ మహేష్ కు భారీ కప్ ను అందించి ఘనంగా సన్మానించారు.






### విలువలతో కూడిన జీవితాన్ని విద్యార్థులకు ఇవ్వాలి: కోదండరాం



విద్యార్థులకు విలువలను నేర్పాలి... విద్యార్థులు తమంత తాముగా సమాజాన్ని ప్రభావితం చేసే విధంగా వారిని తయారు కావాలి... ఉపాధ్యాయులు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుగులోకి తీయాలి... అప్పుడు సమాజం బాగుపడుతుంది. ఓక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఈ విషయంలో ప్రగతిదాయకమైన విధానంలో ముందుకు



సాగుతున్నందుకు అభినందనలు. ఎన్నో జయప్రద గూర్చి వ్యయ ప్రయాసలు గూర్చి విద్యార్థులకు క్వాలిటి ఎడ్యుకేషన్ అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని ఆయన అభినందించారు. సైకాలజిస్ట్ డి మురళీధర్ తల్లిదండ్రులు తమ పిల్లలకు విలువైన సమయాన్ని ఇవ్వాలని సూచించారు దేశానికి ఎంతో ఉపయోగపడే సంపదను మనం తయారు చేస్తున్నాం ఇక్కడ డబ్బులు ఖర్చవుతున్నాయి అన్నది కాదు ఎంత క్వాలిటీతో కూడిన సమాజ నిర్మాణంలో మమేకమవుతున్నామన్న విషయాన్ని గమనించాలని ఆయన హితోపలికారు పది సూచనలతో కూడిన పలు విషయాలను ఆయన తల్లిదండ్రులకు అవకతమయ్యే విధంగా వివరించారు.

### ఆల్ రౌండ్ డెవలప్మెంట్ వేదికగా పనిచేస్తున్నాం: వైస్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి

విద్యార్థులలో ఆల్ రౌండ్ డెవలప్మెంట్ వేదికగా తమ బోధన సాగుతున్నదని వైస్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చెప్పారు. విద్యార్థుల్లో లైఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మాథ్స్, సైన్స్ ల్యాబ్ లను అత్యంత అధునాతన పద్ధతిలో ఏర్పాటు చేశామని చెప్పారు. ఎక్స్పిరియన్స్ ఫ్యాకల్టీ వల్ల ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు. మోటివేషనల్ ఇంట్రాక్టివ్ లెక్చర్స్ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.





# ఆపదలో ఫోన్ చేయాల్సిన నెంబర్లు

### మహిళలకు హెల్ప్ లైన్ నెంబర్ 181

### పిల్లలకు హెల్ప్ లైన్ నెంబర్ 1098

### స్కూలు పిల్లలకు అవగాహన కార్యక్రమం

జనగామ, డిసెంబర్: 28, (రోమింగ్ న్యూస్) జనగామ జిల్లా లో మహిళలకు పిల్లలకు ఆపద సమయాలలో ఎలా వ్యవహరించాలో తెలియజేస్తూ వారిలో ధైర్యం నింపుతూ మహిళా సాధికారిత కేంద్రం మరియు సఖి సెంటర్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం జనగామ జిల్లా చౌడారం లోగల కేజీబీవీ స్కూల్ లో బాలికలను చైతన్య పరుస్తూ , అనేక విషయాలలో అవగాహన కల్పిస్తూ వినూత్న కార్యక్రమం నిర్వహించారు. మహిళలు హింస కి గురిఅయితే మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 అనే టోల్ ఫ్రీ కు కాల్ చేయాలని మరియు బాలికలు అక్రమ రవాణా, బాల్య విహాహాలు అరికట్టడానికి పిల్లలు ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కు టోల్ ఫ్రీ కాల్ చేసి రక్షణ పొందాలని చూచించారు . మహిళలు గాని పిల్లలు గాని ఎలాంటి కష్టాలలో ఆపదలో ఉన్నప్పుడు వెంటనే ఈ పై నెంబర్లకు ఫోన్



చేసినట్లయితే పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ అధికారులు మహిళా అధికారులు వెంటనే స్పందించి వారిని రక్షించడం జరుగుతుందని కాబట్టి కష్టాలు వచ్చినప్పుడు ధైర్యాన్ని కోల్పోకుండా వివేకంతో వ్యవహరించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం లో జెండర్ స్పెషలిస్ట్ పవిత్ర, జెండర్ స్పెషలిస్ట్ హేమలత, సఖి కేంద్రం నుండి జ్యోతి తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన ఆలేరు నాయకులు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డిని ఆలేరు నియోజకవర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు రాష్ట్ర అధ్యక్షుడిని కలిసి యాదగిరిగుట్ట లడ్డూప్రసాదాన్ని అందజేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. గ్యారంటీ పథకాలు, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో.. గ్రౌండ్ లెవల్ లో మరింత గట్టిగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని చెప్పారు. ఆయనను కలిసిన వారిలో యాదగిరిగుట్ట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కట్కూరి ఉత్తేజ్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎండీ ఆసిఫ్, యోగి గౌడ్, భరత్ కుమార్ గౌడ్, మధు తదితరులు ఉన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 డిసెంబర్ 2024





# జమిలి జపంలో నిజాలు మరుగు !



రాజకీయాల్లో ఉత్థానపతనాలు సహజం. ఎన్నికల్లో గెలనుపోటములు కూడా అంతే సహజం. ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పలు పార్టీలు అలా లబ్ది పొందాయి. ఎపిలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా జగన్..అసమర్థ విధానాలతో ఓటమి చెందారు. కనీసం పోటీ కూడా ఇవ్వలేక పోయారు. అయినా ఆయనలో ఆత్మపరిశీలన జరగడం లేదు. ఎందుకు ఓడామన్నది తర్కించడం లేదు. అయితే జనసేన అనూహ్యంగా ప్రజల్లో దూసుకుని వచ్చింది. ఇప్పుడు ఓ రకంగా ప్రత్యమా÷-నాయ నేతగా పవన్ కళ్యాణ్ ఎదిగారు. డిప్యూటి సిఎంగా సమస్యలపై ఆయన స్పందిస్తున్న తీరు కూడా ప్రజల్లో మంచి పేరును తీసుకుని వస్తోంది. అలాగే తెలంగాణలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క పార్లమెంట్ సీటు కూడా గెల్చుకోలేక పోయింది. ఇది కూడా ఆ పార్టీ అనుసరించిన మూర్ఖ నిర్ణయాల కారణంగానే అని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి బిఆర్ఎస్ ప్రజల్లో పూర్తిగా నిస్తేజం పొందింది. అయితే ఆరుసీట్లతో బిజెపి పంటపండింది. ఇక దేశ రాజకీయాల్లోకి పరికిస్తే ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ కొంత పుంజుకోగలిగింది. విపక్షస్థాయికి ఎదిగింది. ఈ ఎన్నికల్లో అధికారం తమదే అని భావించినా..రాహుల్ నాయకత్వం పట్ల ప్రజల్లో అప్పుడే నమ్మిక కుదరలేదు. అయితే చెల్లి ప్రియాంక ను మాత్రం ఎంపిగా గెలిపించుకున్నారు. అలాగే ప్రతిపక్షనేత హోదాతో రాహుల్ ఓ పెద్దపదవినే అందుకునే అదృష్టం ఈ యేడాది కలిగింది. ఇకపోతేమరోమారు ప్రధాని పదవి చేపట్టిన మోడీ చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా గెలిచారు. అధికార పీఠానికి దూరమయినా..ఎన్డీఎ పక్షాల మద్దతుతో ప్రధాని కాగలిగారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. అందుకే బిజెపిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. అయినా దీనిని మోడీ కానీ, బిజెపి కానీ గుర్తించడం లేదు. మోడీ ఆర్థిక విధానాలు, జిఎస్టీ దాడులు ఇలాగా సాగితే జమిలి ఎన్నికలు పెడితే బిజెపి ఊడ్చిపెట్టుకుపోవడం ఖాయం. ఇలా రాజకీయ రంగం విషయాని కొస్తే 2024 కొందరికి మధురస్మృతులను మిగిలిస్తే.. మరికొందరికి ఎప్పటికీ మర్చిపోలేని అనుభవాలను నేర్పింది. అహంకారంతో వ్యవహారిస్తే ఎలా ఉంటుందో ప్రజలు నాయకులకు రుచి చూపించారు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యంలో మంచిదికాదనే సందేశాన్ని ప్రజలు ఇచ్చిన సంవత్సరంగా 2024 మిగిలిపోతుంది. అయితే ఇదే సందర్భంలో జమిలి ఎన్నికలపై ఈ యేడు కసరత్తు మొదలయ్యింది. జమిలి ఎన్నికల నిర్వహణ మంచిదే అయినా..రాజకీయ సంస్కరణలు లేకుండా జమిలి ఎన్నికలు నిర్వహించినా లాభం ఉండబోదు. ప్రధానంగా రాజకీయ నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరస్థులు రాజకీయంగా లబ్దిపొందుతున్న వేళ..అలాంటి వారు రాజకీయాల్లో అడుగిడకుండా చేయాలి. ఇకపోతే

ఏటా ఎన్నికల్లో డబ్బు ప్రమేయం పెరిగిపోయింది. రాజీయాలను నల్లడబ్బు ప్రభావం చేస్తోంది. వ్యాపార వేత్తలు, చీకటి వ్యాపారులు రాజకీయాలను శాసిస్తున్నారు. గూండాలు, రైడీలు ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారు. సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్న భారత్‌లో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. విఎంత ఖర్చుపెట్టయినా ఎన్నికైతే అధికార పార్టీలోకి ఫిరాయించి డబ్బు సంపాదించవచ్చనే ధోరణి కనిపిస్తోంది. పార్టీ ఫిరాయింపులు విచ్చలవిడిగా మారయి. చట్టంతో అడ్డుకట్ట వేయలేకపోతున్నాం. అందుకే ఇక్కడి నుంచే సంస్కరణ మొదలు కావాలి. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా పార్టీ మారిన వెంటనే వారి సభ్యత్వం ఎవరి ప్రమేయం లేకుండా తక్షణం రద్దయిపోయేలా చట్టం లో సంస్కరణ రావాలి. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడమే సర్వరోగ నివారణి అంటున్న, మోడీ ముందుగా ఇలాంటి సంస్కరణ చేపడితే దేశంతో పాటు ప్రపంచం కూడా హర్షిస్తుంది. అలాగే వరుసగా గెలవడం అన్నది ఓ రికార్డుగా

ప్రచారం చేసుకుంటున్నారు. అలా కాకుండా ఒక్కరికి రెండుసార్లు మాత్రమే అవకాశం అన్న చట్టం రావాలి. లేకుంటే గాంధీ కుటుంబం, కెసిఆర్ కటుఉంబం, చంద్రబాబు కటుఉం, లాలూ, ములాయం కుటుంబాలే రాజ్యమేలుతుంటాయి. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గుతుందని, అభివృద్ధిపై దృష్టి సారించవచ్చని, శాంత్రిభద్రతల సమస్యలు ఉండదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. కానీ జమిలి ఎన్నికలు జరిగినప్పటికి లోక్‌సభ, శాసనసభలు ముందే రద్దు కావనే గ్యారంటీ ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడితే ఏదైనా సాధ్యమే. ఎన్నికల్లో ధనబలం నిరోధించేలా, ఒక్కరే పలుమార్లు ఎన్నికయ్యేలా ఉన్న వెసలుబాటును తొలగించాలి. ఇలాంటి ఎన్నికల సంస్కరణలు తక్షణావసరం అని గుర్తించాలి. పారదర్శకమైన పాలనకు బాటలు వెయ్యాలంటే జమిలితో పాటే, ఎన్నికల విధానాన్ని సంస్కరించాల్సి ఉంది. లెక్కకు మించిన కుంభకోణాలతో కోటానుకోట్లు

కొల్లగొట్టిన నేతలు చట్టసభల్లో శాసననిర్మాతలుగా మన కళ్లముందే నిలబుడుతున్నారు. చట్టసభల్లో నేరచరితగలవారు, నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు 25 నుంచి 50 శాతానికి ఎగబాకారు. నేరస్తులు ఎన్నికల్లో పోటీ చేయకుండా ముందుగా అడ్డుకట్ట పడాలి. అలాగే ఒక్కరే జీవితాంతం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయకుండా చూడాలి. చట్టసభల్లో నేరస్థులకు తావులేకుండా చేయాలన్న సుప్రీం సూచనలు శిరోధార్యం కావాలి. ఎన్నికల వ్యవస్థని సమూలంగా ప్రక్షాళించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థని కంటికి రెప్పలా సర్వ స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే బలమైన అధికారం ఉన్న ఎన్నికల కమిషన్ రావాల్సి ఉంది. కఠినమైన ఎన్నికల సంస్కరణలు అమలు చేసి, ప్రజల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించాలి. అప్పుడే జమిలి ఎన్నికలకు వెళితే అర్థం ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయం చేస్తున్న వారంతా నిజాయితీగా ఆలోచన చేయాలి. లేకుంటే ప్రజలు ఏదో ఒక సమయంలో వారికి వాతలు పెట్టడం ఖాయం.

# తిరుగులేని నేతగా జనసేనాని

**2024 ఎన్నికలతో సమర్థనాయకుడిగా అవతరణ**

**సమస్యల పరిష్కరంలో చొరవతో ప్రజలకు చేరువ**

**అద్భుత విజయంతో ప్రజానాయకుడిగా పవన్**



*అమరావతి, డిసెంబర్ 28 :*

ఈ యేడాది ఎన్నికల్లో అసలుసిసలు హీరోగా పవన్ కళ్యాణ్ అవతరించయారు. గత ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్కసీటు గెలిచిన జనసేన..ఈ యేడాది సార్వత్రిక ఎన్నికల్లో విజృంభించింది. దీంతో పవన్ కళ్యాణ్ తిరుగులేని నేతగా ఎదిగారు. ఓ రకంగా చెప్పాలంటే ఎపిలో బలమైన నేతగా పవన్ అవతరించారు. అలాగే ఆయన డిప్యూటి సిఎంగా ప్రజాసమస్యలపై స్పందిస్తూనే, పరిష్కిరం కోసం చేస్తున్న కృషి ప్రజల్లో నిజమైన నేతగా నిలుపుతోంది. తిరుమల లడ్డూ వ్యవహారంతో హిందువుల్లో బలమైన ప్రశ్నించే నేతగా ఎదిగారు. దీంతో దేశ ప్రజల దృష్టిని కూడా పవన్ కళ్యాణ్ ఆకర్షించారు. పవన్ కళ్యాణ్ మాత్రం సనాతన ధర్మాన్ని రక్షించుకోవల్సిన అవసరం ఉందని, తమ పార్టీ సనాతన ధర్మ పరిరక్షణకు కృషిచేస్తుందని బహిరంగంగా ప్రకటించడంతో పాటు తిరుపతిలో ఓ సభ ఏర్పాటుచేసి డిక్లరేషన్ ప్రకటించారు. దీంతో ఏపీలో సనాతన ధర్మ పరిరక్షణ బ్రాండ్ అంబాసిడర్‌గా పవన్ కళ్యాణ్ గుర్తింపు పొందారు. ఇతర మతాలను గౌరవిస్తూనే సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవల్సిన అవసరాన్ని ధైర్యంగా

చెప్పారు. దేశ స్థాయిలో సనాతన ధర్మ పరిరక్షణకు అవసరమైతే తాను నాయకత్వం వహిస్తాననే రీతిలో సందేశం ఇచ్చారు. 2024 సంవత్సరం పవన్‌కు లక్కీ ఇయర్‌గా చెప్పుకోవచ్చు. 2014లో పార్టీ పెట్టినప్పటి నుంచి 2023 వరకు పవన్ కళ్యాణ్ రాజకీయంగా ఎలాంటి విజయాలను చూడలేదు. కానీ 2024లో తాను ఊహించదానికంటే ఎక్కువ విజయాలను అందుకున్నారు. తనతో పాటు జనసేన పార్టీకి 2014 కలిసొచ్చిందనే చెప్పుకోవాలి.మహారాష్ట్ర ఎన్నికలు దేశం దృష్టిని ఆకర్షించాయి. ఇండియా (మహా వికాస్ అఘాడీ), ఎన్డీయే(మహాయుతి) కూటమి మధ్య హోరాహోరీ పోరు నడిచింది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలుచుకోవడంతో శాసనసభ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ నెలకొంది. రెండు కూటములు అధికారంపై ధీమా వ్యక్తం చేశాయి. చివరకు ఎన్డీయే కూటమి భారీ విజయం సాధించింది. ముఖ్యంగా గతంలో తెలుగు ఓటర్లు ఎక్కువుగా ఉండే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ లేదా ఆ పార్టీ మద్దతు దారులు ఎక్కువుగా గెలుపొందేవారు. ఈసారి పవన్ కళ్యాణ్ తెలుగు ఓటర్లు ఎక్కువ ప్రభావం చూపించే నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి మంచి ప్రదర్శన కనబర్చింది. దీంతో పవన్ కళ్యాణ్ ఇమేజ్ తెలుగు రాష్ట్రాలను దాటి జాతీయస్థాయికి వెళ్లింది. బిజెపిలో కూడా పవన్ కళ్యాణ్ పట్ల కొంత ఆరాధ్యభావం పెరిగింది. మరోవైపు ఎన్డీయే సమావేశాల్లో పవన్ కళ్యాణ్‌ను ప్రధాని మోదీ ప్రశంసలతో ముంచెత్తడం ఆయన ఇమేజ్‌ను దేశ స్థాయిలో మరింత పెంచింది. మొన్నిటి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన 21 శాసనసభ, రెండు పార్లమెంట్ స్థానాల్లో గెలుపొంది జనసేన వంద శాతం విజయం సాధించింది. ఈ ఎన్నికల తర్వాత జనసేన పార్టీ ఉండదని, పవన్ కళ్యాణ్ రాజకీయాలకు పనికిరారంటూ ఎంతోమంది ఎన్నో విమర్శలు చేసినా ఆయన పట్టించుకోలేదు. మాజీ సిఎం జగన్ అయితే పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లపై ఎకసక్కాలు ఆడారు. వరుస విమర్శలు చేశారు. కానీ అవన్నీ వైసిపికే తగిలి ఆ పార్టీ మట్టికొట్టుకు పోయింది. గత దశాబ్ద కాలంలో రాజకీయంగా పవన్ బాగా పరిణతి చెందారు. ఏవిధమైన వ్యూహాలతో ముందుకెళ్లాలో సరిగ్గా అంచనా వేసుకోగలిగారు. అప్పటి అధికారపక్షం వైసీపీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా, వ్యక్తిగతంగా టార్గెట్ చేసినా వెనక్కి తగ్గలేదు.. ప్రతి విమర్శకు ధీటైన జవాబుఇస్తూ ముందుకుసాగారు. వారాహి యాత్రతో ప్రజలతో మమేకమయ్యారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వబోనన్న మాటపై చివరివరకు నిలబడుతూ.. బీజేపీ, టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదరడంతో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారు. జనసేనకు సీట్ల కేటాయింపుపై ఎన్నో రకాల విమర్శలు వచ్చినా.. తాను పోటీచేసే అన్ని స్థానాల్లో గెలిచి సత్తా చాటడమే తన ముందున్న కర్తవ్యమంటూ ముందుకెళ్లారు. చివరకు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలిచి చరిత్ర సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ముందు వరకు జనసేన ఓ రాజకీయపార్టీ.. ఎన్నికల తర్వాత ఆపార్టీ ఓ శక్తిగా మారింది. పవర్ ఉంటే ఏదైనా చేయ్యొచ్చు.. జనసేన లక్ష్యం చేరుకోవాలంటే పవర్ కావాలంటూ పవన్ కళ్యాణ్ పదేపదే వ్యాఖ్యానించే వారు. ఎన్నికల తర్వాత ఏపీ ప్రభుత్వంలో జనసేన భాగస్వామిగా ఉంది. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పవన్ కళ్యాణ్ మర్చిపోలేదు. అధికారంలో ఉన్నా.. లేకపోయినా తాను ప్రజాసేవకుడినేనంటూ ముందుకు సాగారు. ప్రభుత్వ పరంగా తీసుకునే నిర్ణయాల్లో ఎక్కడా తొందరపాటు చూపించకుండా.. నిదానంగా ముందుకెళ్తూ.. అందుబాటులో ఉన్న వనరులతో ఏ విధంగా అభివృద్ధి చేయగలమో ప్రణాళికలు రచించుకుంటూ ముందుకెళ్తున్నారు. తనకు ఇష్టమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల బాధ్యతలను నిర్వర్తిస్తూ.. రాష్ట్రంలో తనదైన

మార్క్ పాలనను ప్రజలకు చూపించేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు.

# సోమవారమే సోమవతి అమావాస్య

**పూజలు, వ్రతాలకు ప్రత్యేకం**

తిరుమల,డిసెంబర్ 27 : హిందూ మతంలో అమావాస్య తిథికి చాలా ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అమావాస్య తిథి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుంది. ప్రతి నెలలో వచ్చే అమావాస్యకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అమావాస్య తిథి రోజున పూర్వీకులకు తర్పణం విడవడం, పిండ ప్రదానం చేయడం ద్వారా వ్యక్తి విశేష ఫలితాలను పొందుతాడు. వేద క్యాలెండర్ ప్రకారం మార్గశిర అమావాస్య రోజున శివుడు , విష్ణువులను పూజించడంతో పాటు స్నానం చేయడం, దానం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇలా చేయడం వల్ల ఇంటిలో సుఖ, శాంతి, ఐశ్వర్యం మొదలైనవి లభిస్తాయని నమ్మకం. అంతేకాదు ఎవరైనా తెలిసి తెలియక చేసిన పాపాల నుంచి ఉపశమనం లభిస్తుందని విశ్వాసం. తమిళనాట అమావాస్యను మంచిరోజుగా భావిస్తారు. పుణ్యకార్యాలు చేస్తారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలకు అమావాస్యను ఎంచుకుంటారు. అమావాస్య ఆంగ్ల సంవత్సరంలో చివరి అమావాస్య కూడా అవుతుంది. ఈసారి మార్గశిర అమావాస్య సోమవారం వస్తుంది. కనుక ఈ రోజున సోమవతి అమావాస్య అని కూడా పిలుస్తారు. అయితే మార్గశిర అమావాస్య తిథి విషయంలో గందరగోళం నెలకొంది. ఈ అమావాస్య డిసెంబర్ 30న జరుపుకోవాలని కొందరు, 31న అమావాస్య జరుపుకోవాలని మరికొందరు అంటున్నారు. వైదిక క్యాలెండర్ ప్రకారం ఈసారి మార్గశిర మాస కృష్ణ పక్ష అమావాస్య తిథి డిసెంబర్ 30 తెల్లవారుజామున 4.01 గంటలకు ప్రారంభమవుతుంది. అదే సమయంలో ఈ అమావాస్య తిథి మర్నాడు రోజు డిసెంబర్ 31వ తేదీ తెల్లవారుజామున 3.56 గంటలకు ముగుస్తుంది. దీంతో రెండు రోజుల్లో ఏది అన్నదానిపై కొంత వివాదం ఉంది. అయితే సోమవారమే పూర్తిగా ఉంటున్నదున అదే మేలని పండితులు సూచిస్తున్నారు.

# మా నాన్నను కాంగ్రెస్ అగౌరవపర్చింది

**సిడబ్ల్యూసిలో సంతాపం తెలపనేలేదు**

**దివంగత ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్టా ముఖర్జీ**

**ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నలు**

**పివికి జరిగిన అవమానాన్ని మాత్రం ప్రశ్నించేదెవరు?**





న్యూఢిల్లీ,డిసెంబర్ 27 : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల సమయంలో కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. తన తండ్రి, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కాంగ్రెస్ పార్టీ సరిగ్గా గౌరవించలేదని, ఆయన విషయంలో తీరని అన్యాయం చేశారని శర్మిష్ఠా ముఖర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నిజానికి పివిని అధికారంలో ఉండి కాంగ్రెస్ నిరాదరించింది. మరణిస్తే మర్యాదలు పాటించలేదు. కాంగ్రెస్ కార్యాలయం ముందునుంచే పివి భౌతిక కాయాన్ని పంపించివేశారు. ఓ రకంగా చెప్పాలంటే అత్యంత నీచంగా అగౌరవపర్చిన తీరుచరిత్ర ఎన్నటికీ మరువదు. కానీ అధికారంలో ఉన్న బిజెపి మాత్రం అటు ప్రణబ్ ముఖర్జీని, ఇప్పుడు మన్మోహన్ సింగ్‌లను సమున్నతస్థాయిలో గౌరవించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించడమే కాదు...రాష్ట్రపతి, ప్రధాని, మంత్రులు, ఉపరాష్ట్రపతి, స్పీకర్ అంతా హాజరౌ గౌరవాన్ని చాటుకున్నాన్నారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్ బోధ్ వరకు మాజీ ప్రధాని అంతిమయాత్ర జరిగింది. అనంతరం అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఆ ప్రదేశంలోనే స్మారకం నిర్మించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కానీ తన తండ్రి విషయంలో కాంగ్రెస్ నేతలు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రణబ్ ముఖర్జీ కూతురు షర్మిష్ట ఆరోపించారు. మన్మోహన్ విషయంలో చూపిన శ్రద్ధ, ప్రేమ, గౌరవం తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ ఎందుకు చూపలేదని శర్మిష్ఠా ముఖర్జీ ప్రశ్నించారు. తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ చనిపోతే కనీసం సీడబ్ల్యూసీ (అచిఅ) సమావేశం కూడా నిర్వహించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసిన ప్రణబ్ ముఖర్జీ అనంతరం దేశానికి రాష్ట్రపతిగా సేవలు చేసినా ప్రయోజనం లేకపోయిందని మండిపడ్డారు. ప్రణబ్ ముఖర్జీకి నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి అధికారికంగా నివాళులు ఎందుకు అర్పించలేదని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ప్రణబ్ ముఖర్జీ 2020లో మరణించారు. ఆ సమయంలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించకపోవడంపై శర్మిష్టా ముఖర్జీ పలు విషయాలు లేవనెత్తారు. నివాళి అర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ ఎందుకు నిర్వహించలేదని అడిగితే.. రాష్ట్రపతిగా చేసిన వారికి అలా చేయరని చెప్పి తనను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతులకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి సంతాపం తెలిసేపే ఆ సంప్రదాయం పాటించడం లేదని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత తనకు చెప్పారని తెలిపారు. కానీ తన తండ్రి డైరీని చదివితే అది నిజం కాదని తెలిసిందని... గతంలో రాష్ట్రపతి కెఆర్ నారాయణన్‌కు నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించినట్లు అందులో ఉందన్నారు. కనీసం శర్మిష్ట చిన్న విషయానికే ఆవేదన చెందారు. కానీ పివి విషయంలో కాంగ్రెస్ చేసిన దుర్మార్గానికి చరిత్ర ఎన్నటికీ క్షమించదు. చీమూ నెత్తురు ఉన్న ప్రజలు ఈ విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటారు. పివి అంత్యక్రియలు హస్తినలో నిర్వహించకుండా అత్యంత అగౌరవంగా ఆయన భైతిక కాయాన్ని హైదరాబాద్‌కు పంపించిన వైనం దేశ ప్రజలు నేటికీ మరచి పోలేదు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 డిసెంబర్ 2024





# శతకొట్టిన నితీశ్‌రెడ్డి



## మూడోరోజు ఆట ముగిసే సమయానికి భారత్ స్కోరు 358/9

### తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా జట్టు 474 రన్స్‌కు ఆలౌట్

### మెల్‌బోర్న్ వేదికగా భారత్, ఆసీస్ నాలుగో టెస్టు

**మెల్‌బోర్న్ :** మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టు మూడోరోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు కోల్పోయి 358 పరుగులు చేసింది. టీమిండియా బ్యాటర్లలో నితీశ్ కుమార్ రెడ్డి అజేయ శతకం (105 నాటౌట్)తో జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ (50)తో కలిసి 127 పరుగుల భాగస్వామ్యం అందించాడు. ఇక ఓవర్‌నైట్ స్కోర్ 164/5 తో మూడోరోజు ఆట ప్రారంభించిన భారత్‌కు రిషభ్ పంత్ (28), రవీంద్ర జడేజాను స్వల్ప వ్యవధిలోనే పెవిలియన్‌కు పంపించి ఆసీస్ పైచేయి సాధించింది. దీంతో టీమిండియా 221 పరుగులకే 7 వికెట్లు పారేసుకుంది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన బౌలింగ్ ఆల్‌రౌండర్ సుందర్‌తో కలిసి నితీశ్ ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. భారత్‌ను ఫాలో-ఆన్ గండం నుంచి కాపాడడంతో పాటు భారీ స్కోర్ సాధించేలా చేశాడు. ఈ క్రమంలో తొలి టెస్టు సెంచరీ నమోదు చేశాడు. మరికొద్దిసేపట్లో ఆట ముగుస్తుందన గా వర్షం అంతరాయం కలిగించింది. ఎంత కూ వర్షం తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మూడోరోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 358/9 స్కోర్ చేసింది. క్రీజులో నితీశ్ కుమార్ రెడ్డి (105), మహ్మద్ సిరాజ్ (02) ఉన్నారు. ఆసీస్ కంటే భారత్ ఇంకా 116 రన్స్ వెనుకబడి ఉంది. ఆస్ట్రేలియా బౌలర్లలో ప్యాట్ కమ్మిన్స్, బొలాండ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా.. స్పిన్నర్ నాథన్ లైయన్ 2 వికెట్లు తీశాడు. కాగా, ఆతిథ్య జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే.

### నితీశ్ రెడ్డి సిక్సర్ల రికార్డు..

ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి అద్భుతమైన ఆటతీరు కనబరుస్తున్నాడు. క్లిష్ట సమయాల్లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడుతూ జట్టుకు ఆపద్బాంధవుడిలా మారుతున్నాడు. మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి నితీశ్ (105లిబీ 176 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) శతకం బాదేశాడు. దీంతో టీమ్‌ఇండియా ఫాలోఆన్ గండం నుంచి గట్టెక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో ఒక సిక్సర్ బాది ఈ పర్యటనలో ఎనిమిది సిక్సర్లు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియాలో ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. నితీశ్ కంటే ముందు విదేశీ బ్యాటర్లలో మైకెల్ వాన్ (2022-03), క్రిస్ గేల్ (2009-10) ఈ ఘనత సాధించారు. ఈ సెంచరీతో నితీశ్ మరో రికార్డు కూడా అందుకున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై 8వ స్థానంలో వచ్చి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (87) పేరిట ఈ రికార్డు ఉండేది. ఇప్పుడు దానిని అధిగమించాడు.



### ఈ సెంచరీ ఎప్పటికీ గుర్తుండిపోతుంది - వాషింగ్టన్ సుందర్

మెల్‌బోర్న్‌లో నితీశ్ సాధించిన సెంచరీ ఎప్పటికీ గుర్తుండిపోతుందని భారత స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ అన్నాడు. నితీశ్‌తోపాటు సుందర్ (50బీ 162 బంతుల్లో) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడిన విషయం తెలిసిందే. తొమ్మిదో స్థానంలో వచ్చిన సుందర్ నితీశ్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు శతకం (127 పరుగులు) భాగస్వామ్యం నిర్మించాడు. 'నితీశ్ రెడ్డి అద్భుతమైన ఆటగాడు. మానసికంగా చాలా దృఢంగా ఉంటాడు. ఎంసీజీ (మెల్‌బోర్న్ క్రికెట్ స్టేడియం)లో అతను చేసిన ఈ సెంచరీ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఏ పని అప్పగించినా వంద శాతం దానికి న్యాయం చేస్తాడు. అతను సెంచరీ చేయడం చూస్తుంటే మా అందరికీ చాలా ఆనందంగా ఉంది' అని వాషింగ్టన్ సుందర్ పేర్కొన్నాడు.

## తనయుడి తొలి శతకం..

### నితీశ్ తండ్రి ముత్యాలరెడ్డి సంతోషం



ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ చేయడం తేలికైన విషయం కాదు. అప్పటికే టాప్ నుంచి మిడిలార్డర్ వరకు బ్యాటర్లు పెవిలియన్‌కు చేరారు. ఇలాంటి సమయంలో జట్టును ముందుండి నడిపించి మరీ శతకం పూర్తి చేశాడు తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి. సెంచరీకి ముందు కాస్త టెన్షన్ పెట్టినా మూడంకెల స్కోరు ఖాతాలో పడింది. మైదానంలోనే ఉన్న నితీశ్ తండ్రి ముత్యాలరెడ్డిని అందరూ అభినందించారు. ఈ సందర్భంగా ఆసీస్ మాజీ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ ప్రత్యేకంగా ముత్యాల రెడ్డితో సంభాషించాడు. తన కుమారుడు శతకం చేయడంపై ముత్యాల రెడ్డి సంతోషం వ్యక్తంచేశారు. 'మా కుటుంబానికి ఇదొక ప్రత్యేకమైన రోజు. మా జీవితంలో ఈ రోజును అస్సలు మరిచిపోలేం. నితీశ్ 14 ఏళ్ల నుంచే క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. అప్పట్నుంచీ అద్భుత ప్రదర్శన ఇస్తూనే ఉన్నాడు. నేను ప్రత్యక్షంగా సెంచరీని చూడటం మాటల్లో చెప్పలేపోతున్నా. నితీశ్ 99 పరుగుల మీద ఉన్నప్పుడు.. చాలా టెన్షన్‌కు గురయ్యా. అప్పటికి ఒక్క వికెట్ మాత్రమే మిగిలిఉంది. సిరాజ్ బాగా ఆడాడు. చివరికి నితీశ్ సెంచరీ సాధించడం ఆనందంగా ఉంది" అని ముత్యాల రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు.

#### నితీశ్‌కు స్టాండింగ్ ఓవేషన్

కఠిన పరిస్థితుల్లో సెంచరీ సాధించి జట్టును ఆదుకొన్న నితీశ్‌కు భారత ప్లేయర్లు చప్పట్లతో ప్రశంసల వర్షం కురిపించారు. స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చి నితీశ్‌ను అభినందించారు. కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీతో సహా టీమ్‌ఇండియా ఆటగాళ్లు సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా కామెంట్రీ బాక్స్‌లో ఉన్న క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ భారత మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. ఆస్ట్రేలియా సిరీస్‌కు నితీశ్‌ను ఎంపిక చేయడం మంచి నిర్ణయమని కొనియాడాడు. ఆసీస్ గడ్డపై ఎనిమిదో స్థానంలో వచ్చి శతకం చేసిన మూడో అతిపిన్న వయస్కుడిగా నితీశ్ ఘనత సాధించాడు. ఇదే స్థానంలో ఆసీస్‌పై టాప్ స్కోరర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.

#### నితీశ్ కుటుంబంతో అనుష్క శర్మ ఫొటో

ప్రస్తుతం విరాట్ భార్య అనుష్క శర్మ కూడా మెల్‌బోర్న్‌లోనే ఉంది. అక్కడే మ్యాచ్‌ను చూసేందుకు వచ్చిన నితీశ్‌కుమార్ కుటుంబంతో అనుష్క శర్మ ఫొటో దిగింది. ఆ ఫొటోను నితీశ్ తండ్రి ముత్యాల రెడ్డి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పెట్టారు.

## అత్యంత చెత్త షాట్..

### పంత్‌పై గావస్కర్ అసహనం

అప్పటికే సగం వికెట్లు కోల్పోయిన జట్టును కాపాడాల్సిన బాధ్యత ఉన్నా సరే.. రిషభ్ పంత్ (28) ఏమాత్రం పట్టించుకోలేదు. తన మార్క్ షాట్లను ఆడేందుకు ప్రయత్నించి పెవిలియన్‌కు చేరాడు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య నాలుగో టెస్టు జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో బోలాండ్ బౌలింగ్‌లో ర్యాంప్ షాట్‌ను కొట్టేందుకు ప్రయత్నించి విఫలమైన రిషభ్ పంత్ ఔటయ్యాడు. దీంతో కామెంట్రీ బాక్స్‌లో ఉన్న భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. అత్యంత చెత్త షాట్ అంటూ అభివర్ణించిన సన్నీ.. పంత్‌ను భారత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లొద్దని వ్యాఖ్యానించాడు. 'స్టుపిడ్ షాట్.. స్టుపిడ్ షాట్. అతడు భారత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లొద్దు. ఇతర డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాలి. భారత ఇన్నింగ్స్‌లో అనవసర షాట్లు,



రన్నింగ్ చోటుచేసుకున్నాయి. క్లిష్ట సమయాల్లో చెత్త షాట్లను ఆడాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆసీస్ కూడా ఊరించేలా బంతులు వేయడంతో భారత బ్యాటర్లు వికెట్లు ఇచ్చేశారు. అయితే, టెస్టుల్లో ఓర్పు చాలా కీలకం. ఇదేమీ టీ20 లేదా 50 ఓవర్ల క్రికెట్ కాదు. రిషభ్ పంత్ విషయాన్ని తీసుకొంటే.. ముందు అతడు ఇలాంటి షాట్లను ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ, అప్పుడు ఫీల్డర్లు థర్డ్‌మ్యాన్ దిశగా లేరు. ఆ తర్వాత అక్కడ ఫీల్డర్లను మోహరించారు. అలాంటప్పుడు పంత్ ఆచితూచి అలాంటి షాట్లను ఆడాలి. లెగ్‌సైడ్ కొడదామని భావించినా.. ఎడ్జ్ తీసుకొని ఆఫ్‌సైడ్ వెళ్లిపోయింది. ఇందులో కాస్త దురదృష్టం ఉన్నప్పటికీ.. ఇలాంటి షాట్ల ఎంపిక ఇప్పుడు అవసరం లేదు. ఇద్దరు ఫీల్డర్లను డీప్ ప్లేస్‌మెంట్‌లో పెట్టినప్పుడు మరోవిధంగా ఆడి ఉంటే బాగుండేది" అని గావస్కర్ వెల్లడించాడు.

## డబ్ల్యూటీసీ ఫైనల్.. 121 పరుగుల దూరంలో దక్షిణాఫ్రికా

**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా, పాకిస్థాన్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు నువ్వా నేనా అన్నట్లు సాగుతోంది. ఈ మ్యాచ్‌లో ఫలితం కోసం భారత్, ఆస్ట్రేలియా, శ్రీలంక ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఎందుకంటే ఇందులో దక్షిణాఫ్రికా గెలిస్తే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దూసుకెళ్తుంది. ఓవర్ నైట్ స్కోరు 88/3తో మూడో రోజు ఆటను కొనసాగించిన పాక్.. మార్కో యాన్సెన్ (6/52) దెబ్బకు 237 పరుగులకే ఆలౌటైంది. ఈ క్రమంలోనే దక్షిణాఫ్రికాకు 148 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. మూడో రోజు ఆట ముగిసే సరికి రెండో ఇన్నింగ్స్‌లో సఫారీలు 3 వికెట్ల నష్టానికి 27 పరుగులు చేశారు. టోనీ డి జోర్జి (2), రికెల్‌టన్ (0, ట్రిస్టన్ స్టబ్స్ (1) ఇలా వచ్చి అలా వెళ్లారు. మహ్మద్ అబ్బాస్ 2, షాజాద్ ఒక వికెట్ పడగొట్టారు. మార్‌క్రమ్ (22లి), టెంబా బావుమా (0) క్రీజులో ఉన్నారు. ఇంకా 121 పరుగులు చేస్తే మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించడంతోపాటు తొలిసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌నకు అర్హత సాధిస్తుంది. పాక్ బ్యాటర్లలో సౌద్ షకీల్ (84, 113 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. బాబర్ అజామ్ (50బీ 85 బంతుల్లో) రెండేళ్ల తర్వాత టెస్టుల్లో అర్ధ శతకం బాదాడు. సైమ్ అయూబ్(27), షాన్ మసూద్ (28) పరుగులు చేశారు. రబాడ 2, ప్యాటర్సన్, కోర్బిన్ బాష్ చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ 211, దక్షిణాఫ్రికా 301 పరుగులకు ఆలౌటయ్యాయి.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News




## మినీ స్కర్ట్ స్టైలిష్ లుక్‌లో జాన్వీ!

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ ఎట్టకేలకు దేవర సినిమాతో బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి వచ్చింది. ఎన్టీఆర్‌కు జోడీగా నటించిన 'దేవర' సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్‌లో ఈ అమ్మడు పెద్ద సినిమాలు చేయబోతుంది. దేవర విడుదలకు ముందే రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబో మూవీలో జాన్వీ కపూర్ ఎంపిక అయ్యింది. ఆ సినిమా షూటింగ్ కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగితే 2025లోనే చరణ్ తో జాన్వీ కపూర్ మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు దేవర 2 సినిమాలోనూ జాన్వీ కపూర్ పాత్ర పరిధి పెరగనుందనే వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమా ఛాన్స్‌లు దక్కించుకుంటున్న ఈ అమ్మడు బాలీవుడ్‌ను వదలడం లేదు. తన మొదటి ప్రాధాన్యత బాలీవుడ్ సినిమాలు అన్నట్లు అక్కడే ఎక్కువ సినిమాలు చేస్తోంది. ఈ ఏడాది సైతం బాలీవుడ్ ప్రేక్షకులు ఈ అమ్మడి సినిమాలను ఆధరించలేదు. వెబ్ సిరీస్‌లతోనూ ఈమె ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఏ ఒక్క సినిమాతో ఈమెకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కలేదు. హిందీలో తక్కువ పారితోషికంకు సినిమాలు చేసేందుకు ఈమె రెడీగా ఉంది. కానీ అక్కడ స్టార్ హీరోలు, పెద్ద ఫిల్మ్ మేకర్స్ ఈమెను పెద్దగా పట్టించుకోవడం లేదు. సోషల్ మీడియాలో ఈమెకు సంబంధించిన ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతాయి. తాజాగా మరోసారి ఈమె తన అందాల ఆరబోత ఫోటోలతో వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఉంటారు. నిజంగానే ఈమె మంచి ఫిజిక్‌తో ఫ్యాన్స్‌ను కవ్విస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా ఫోజ్‌లు ఇస్తూ షేర్ చేసే ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి మినీ స్కర్ట్‌లో అందంగా స్టైలిష్ లుక్‌లో కనిపించి ఆకట్టుకుంది. అందమైన ఈ అమ్మడి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో మరోసారి ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి. గతంలో ఎన్నో సార్లు చీర కట్టు ఫోటోలు, స్కిన్ షో ఫోటోలను షేర్ చేసిన ఈ అమ్మడు ఇప్పుడు ఇలా థైస్ అందాలను చూపిస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది.



## మహేశ్‌బాబు మూవీలో ప్రియాంక చోప్రా

మహేశ్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న ఓ చిత్రంలో ప్రియాంక చోప్రా ఛాన్స్ కొట్టేసింది. ఎంబి29'గా ఇది ప్రచారంలో ఉంది. ప్రస్తుతం సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదీ ఒకటి. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని అప్‌డేట్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఈ చిత్రంలో హీరోయి-న్‌గా నటించనున్నట్లు గతంలో వార్తలు జోరుగా ప్రచారం అయ్యాయి. ఇప్పుడు మరో నటి పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఈ సినిమాలో నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు జరిపినట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో హీరోతోపాటు హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యం ఉంటుందని ప్రియాంక అయితే ఆ పాత్రకు న్యాయం చేయగలదని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఆమెను తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రియాంక కూడా ఈ సినిమాలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారట. ఈ పాత్ర కోసం ఇప్పటికే ఆమె ప్రిపరేషన్ కూడా మొదలుపెట్టారట. ఇక ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.



## లోఫర్ బ్యూటీ ఫ్లోర్ బ్యూటీ షో

వరుణ్ తేజ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'లోఫర్' సినిమాతో దిశా పటానీ హీరోయిన్‌గా పరిచయం అయిన విషయం తెల్సిందే. ఆ సినిమా ఫ్లాప్ కావడంతో తెలుగులో మళ్లీ ఈమెకు ఆఫర్లు రాలేదు. లక్కీగా బాలీవుడ్‌లో ఈ అమ్మడికి మంచి ఆఫర్లు వచ్చాయి. ముఖ్యంగా బాలీవుడ్‌లో ఈమె చేసిన ఎంఎస్ ధోనీ సినిమాతో సూపర్ హిట్ దక్కడంతో పాటు ఎక్కువ ఆఫర్లు దక్కాయి. హిందీలో వరుసగా సినిమాలు చేస్తూ బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్స్ సరసన నిలిచింది. అత్యధిక పారితోషికం అందుకోవడంతో పాటు, వరుస సినిమాలు చేస్తున్న హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకుంది.

తెలుగులో చాలా కాలం తర్వాత ప్రభాస్‌తో కలిసి కల్కి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలవడంతో బాలీవుడ్‌లో మరింత బిజీ అయ్యింది. సౌత్‌లో మరిన్ని సినిమాల్లో ఈమెకు నటించే ఆఫర్లు వస్తున్నాయి. కానీ ఈమె మాత్రం చాలా లైట్‌గా సినిమాలు చేస్తూ వస్తోంది. ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో ఈ అమ్మడు వెల్‌కమ్ టు జంగిల్ సినిమాపై అంచనాలు పెట్టుకుంది. వచ్చే ఏడాది మరో రెండు మూడు సినిమాలతో ఈమె ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సినిమాలతో ఏ స్థాయి-ిలో పాపులారిటీ సొంతం చేసుకుందో అదే స్థాయిలో ఈమె అందాల ఆరబోత ఫోటోలతో మంచి ఆధరణ సొంతం చేసుకుంటున్న విషయం తెల్సిందే. తాజాగా ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. 61.5 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను తన ఖాతాలో వేసుకున్న ఈ అమ్మడు తాజాగా షేర్ చేసిన ఫోటోలు అంతకు మించి అన్నట్లుగా ఉన్నాయి. ఫ్లోర్ పై క్లీ వేజ్ షో చేస్తూ ఆకట్టుకుంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986